మహిళల రక్షణకే గృహహింస చట్టం

- జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్

మఠంపల్లి, జూలై 11 : మహిళల రక్షణ కోసమే గృహ హింస చట్టం రూపొందించబడిందని, దాన్ని వినియోగించుకుని మహిళలు న్యాయం పొందవచ్చునని జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. మండలంలోని చౌటపల్లిలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో గురువారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాస్‌రావు, కుక్కడపు సైదులు, నాగేశ్ రాథోడ్, సైదా హుస్సేన్, హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు, తాసీల్దార్ మంగమ్మ, న్యాయవాదులు ఎంఎస్ రాఘవరావు, శంకర్‌నాయక్, సురేశ్‌నాయక్, రామ లక్ష్మారెడ్డి, మోహన్, పంచాయతీ కార్యదర్శి లలిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో గౌరవం

- రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి

విద్యార్థినులకు పరుపులు అందిస్తున్న పటేల్ రమేశ్‌రెడ్డి

సూర్యాపేట రూరల్, జూలై 11 : బాగా చదువుకుంటేనే సమాజంలో గౌరవంగా బతకవచ్చని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇమాంపేట కేజీబీవీలో స్పైడ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థినులకు అందించిన రూ.10లక్షల విలువైన సెంచరీ పరుపులను గురువారం ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పాల్ అనిత, డీసీడీఓ పూలన్, మోడల్‌స్కూల్ ప్రిన్స్‌పాల్ శంకర్‌నాయక్, నాయకులు డాక్టర్ రామ్మూర్తియాదవ్, ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, వెలుగు వెంకన్న, షఫీఉల్లా పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన రమేశ్‌రెడ్డి

సూర్యాపేట : రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి గురువారం కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌ను ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై చర్చించారు.

న్యాయవాదుల నిరసన

సూర్యాపేటలో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

సూర్యాపేటలీగల్, జూలై 11 : సిద్దిపేటలో న్యాయవాదిపై పోలీసులు దౌర్జన్యం చేయడాన్ని నిరసిస్తూ సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ కోర్టు న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్‌రెడ్డి, కార్యదర్శి డి.మల్లయ్య, న్యాయవాదులు ఎన్.పిచ్చిరెడ్డి, కె.సతీశ్‌కుమార్. డి.రమేశ్, ఎండీ.ఫరీద్, వీరేశ్ పాల్గొన్నారు.

కోదాడ : పట్టణ కోర్టు ఆవరణలో నిరసన తెలిపిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కే మూర్తి, ఉపాధ్యాక్షుడు గట్ల నరసింహారావు, కోడూరు వెంకటేశ్వర్‌రావు, హేమలత, దొడ్డ శ్రీధర్, నాగుల్ పాష, సామా నవీన్‌కుమార్, సీనియర్ న్యాయవాదులు ఎలక సుధాకర్ రెడ్డి, తమ్మినేని హనుమంతరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, వి.రంగారావు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు రమావత్ పూల్‌సింగ్‌నాయక్, న్యాయవాదులు రణధీర్ ప్రతాప్, రాజారాం, అనిల్‌కుమార్, చంద్రమౌళి, నాగరాజు, వేణు రాజు పాల్గొన్నారు.

న్యాయవాదుల గుమస్తాల సంఘం కార్యవర్గం ఎన్నిక

సూర్యాపేటలీగల్, జూలై 11 : న్యాయవాదుల గుమస్తాల సంఘం ఎన్నికలను గురువారం జిల్లా కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా సూరినేని జగ్గారావు, కార్యదర్శిగా సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా రాజు, జాయింట్ సెక్రటరీగా నీలా లోకేశ్, సభ్యులుగా రాము, రవి, సైదా ఎన్నికయ్యారు.

తూములు పూడ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

ఏఈకి వినతిపత్రం అందిస్తున్న రైతులు

అర్వపల్లి, జూలై 11 : ఎస్సారెస్పీ 71వ డిస్ట్రిబ్యూటరీలో ప్రవహించే నీటిని తూముల ద్వారా నీలం వారి కుంట, కొత్త కుంట, నల్లకుంట, తీగల చెరువు, నల్ల చెరువులను నింపేవారు. కానీ ఏడాది కొందరు తూములను పూడ్చివేయడంతో నీళ్లు రావడం లేదని వారిపై తగిన చర్యలు తీసుకొని నీళ్లు వచ్చేలా చేయాలని మండల రైతులు గురువారం నీటి పారుదల శాఖ ఏఈ హరి స్వరూప్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతులు మామిడి శ్రీను, అల్వాల వెంకటస్వామి, బైరబోయిన మహారాజు, ఏను, సంతోశ్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకుయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యానమ్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **చెరువుపల్లి యల్లయ్య**, S/o : **రామయ్య**, వయస్సు : 45 సం॥లు, **వృత్తి** : వ్యవసాయం, **నివాసం** : ఇ.నెం. 2-61, మామిళ్లగూడెం గ్రామం, మోతే మండలం, సూర్యాపేట జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : నల్లగొండ జిల్లా రిజిష్టారు వారి అజ్మాయిషీకి లోబడ్డ కోదాడ సబ్ రిజిష్టారు వారి కార్యాలయాధికారి పరిధిలోయున్న సూర్యాపేట జిల్లా, మునగాల మండలం, నర్సింహాపురం గ్రామ పంచాయితీ, మరియు ఆకుపాముల రెవిన్యూ లిమిట్సులో చేరియున్న సర్వే నెం. 582 మిం.లె. బ్లాక్ నెం 8లో (పాత ఇ.నెం. 8-101/1), ప్రస్తుత కొత్త ఇంటి నెం. 2-66 గా గల RCC & ACC ఇల్లు, ఇట్టి ఇంటి ఖాళీ స్థల విక్రయ విస్తీర్ణం చ॥గ॥ 181.5లకు సరియైన చ॥మీ॥ 151.73లకు (Assessment No. 252) డాక్యుమెంట్ నెం. **8552/2023** గల అట్టి ఆస్తికి హద్దులు : **ఉత్తరం** : గుండు వెంకయ్య గారి ఖాళీ స్థలం, **దక్షిణం** : ఆకుపాముల ఆర్ & బి రోడ్డు, **తూర్పు** : గండు జయరామయ్య గారి ఇల్లు, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

పెండింగ్ స్కాలర్‌షిప్ విడుదల చేయాలి

- పీడీఎస్‌యూ

కోదాడ రూరల్, జూలై11 : పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎం.చందర్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. పీడీఎస్‌యూ అధ్వర్యంలో గురువారం నూతన విద్యార్థుల స్వాగత పోస్టర్ ఆవిష్కరణలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వేణు, ఉదయ్, నాగరాజు, జొర్రిగాల వెంకన్న, కార్తీక్, సంతోశ్, సైదమ్మ, సుజాత, జరీన, రోజ, మంజుల, రమణి, సురేశ్, రవి కాంత్, బండారు వెంకన్న పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★నల్లగొండలో కలెక్టరేట్ దగ్గర డైట్ కాలేజ్ ఎదురుగా 282 గజాల కమర్షియల్ ప్లాటు అమ్మబడును. సంప్రదించగలరు. సెల్: 9912738000, 7780727743.
NT-323532

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూరి : 9182777638

రుణాల మంజూరులో బ్యాంకులు పోటీ పడాలి

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

వార్షిక ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవర్

సూర్యాపేట, జూలై 11 : పంట రుణాల మంజూరులో బ్యాంకులు పోటీ పడాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం ఎల్‌డీఎం బాపూజీ ఆధ్వర్యంలో డీసీసీ, డీఎల్‌ఆర్సీలతో మాట్లాడారు. స్వయం సహాయక సంఘాలకు ఇప్పటి వరకు రూ.526 కోట్లకు పైగా ఆర్థిక స్వావలంబన రుణాలు అందించినట్లు పేర్కొన్నారు.

రూ.8028.37 కోట్ల రుణాలు అందించాం

2023-24 ఆర్థిక సంవత్సరంలో జిల్లావ్యాప్తంగా అన్ని రంగాల్లో రూ.5,133.13 కోట్ల రుణాలు అందించాలని లక్ష్యం పెట్టుకోగా ఇప్పటి వరకు రూ.8,028.37 కోట్లు అందించామని కలెక్టర్ తెలిపారు. దాదాపు 156.40 శాతం వృద్ధి సాధించామని, పంట రుణాలు రూ.3,365.95 కోట్లు, వ్యవసాయ టర్మ్‌లోన్స్ రూ.1,713.22కోట్లు, మొత్తం వ్యవసాయ రుణాలు రూ.5,079.17 కోట్లు అందించినట్లు చెప్పారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఇప్పటి వరకు రూ.985.12 కోట్లు, ఇతర రంగాలకు రూ.6216.73 కోట్ల రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు రూ.526.58 కోట్ల రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్‌బీఐ ఎల్‌డీఎం సాయితేజ, ఎస్‌బీఐ ఏజీఎం ఉపేందర్ భాస్కర్, నాబార్డ్ జీఎం సత్యనారాయణ, ఏపీజీవీబీ ఏజీఎం విజయభాస్కర్, డీఆర్‌డీఓ మధుసూదన్‌రాజు, ఏడీఏ శ్రీధర్‌రెడ్డి, సీతారాంనాయక్, సంక్షేమ అధికారులు శంకర్, అనసూర్య, జగదీశ్వర్‌రెడ్డి, వివిధ బ్యాంక్‌ల అధికారులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు : కలెక్టర్

సూర్యాపేట, జూలై 11 : ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర తేజస్ నందలాల్ హెచ్చరించారు. గురువారం సాండ్ కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించా మాట్లాడారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అందుకోసం షిఫ్టుల వారీగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. జాజిరెడ్డిగూడెం మూసీ సబ్ మెర్జ్ వద్ద ప్రభుత్వ ఇసుక రీచ్ నుంచి ఖమ్మంలో జరుగుతున్న మున్నేరు ప్రాజెక్టుకు 20,000 ఎంటీఎస్‌ల సీనరేజ్ ప్రభుత్వానికి కట్టి ఇసుకను ప్రాజెక్ట్ నిర్మాణానికి తరలిస్తున్నామని, శివన్నగూడెం ప్రాజెక్టుకు 7500 ఎంటీఎస్ కడుతున్నట్లు పేర్కొన్నారు. అక్కడికి తరలించే వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ పెట్టినట్లు తెలిపారు. ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమేరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత నివేదికను ప్రతీ వారం అందించాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఆర్డీఓ వేణుమాధవ్, జాజిరెడ్డిగూడెం తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, టీజీఎండీసీ ఎల్ఐసీ మహిపాల్ రెడ్డి, మైనింగ్ అధికారి విజయరామరాజు, ఇరిగేషన్ ఈఈ లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్, గ్రౌండ్ వాటర్ డీడీ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : సుదర్శన్‌రెడ్డి

సూర్యాపేట, జూలై 11 : రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుందర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, కోశాధికారి హమీద్‌ఖాన్, నాయకులు సుదగాని నాగేశ్వరరావు, శ్యాంసుందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, అరుణజ్యోతి, భ్రమరాంబ, డి.వెంకన్న పాల్గొన్నారు.

కార్మికులందరూ లేబర్ కార్డు తీసుకోవాలి : నారాయణస్వామి

బొడ్రాయిబజార్, జూలై 11 : ఎల్క్టీషియన్లు లేబర్ కార్డు తీసుకోవాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ జి. నారాయణస్వామి, ఐసీఏఐ డైరెక్టర్ కె. కృష్ణారెడ్డి సూచించారు. గురువారం ఇంటర్నేషనల్ కాపర్ అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో ఎల్క్టీషియన్లకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వర్లు, సీహెచ్ బాలస్వామి, సీహెచ్ రామచంద్రయ్య, షేక్ నబి, షేక్ మహమూద్‌అలీ, బరిశెట్టి శ్రీనివాస్, సోమయ్య, మధు, జానయ్య, రవి, రమేశ్, సత్యనారాయణ, సైదులు, జానిపాషా, రాంబాబు పాల్గొన్నారు.

అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేయాలి

మేళ్లచెర్వు, జూలై 11 : మండలంలో అర్హులకు వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట జానీ, ఎల్లయ్య, సురేశ్ ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

మేళ్లచెర్వు, జూలై 11 : మండల కేంద్రంలోని ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని గురువారం పోలీసులు పట్టుకున్నారు. మండలానికి చెందిన శాగం రెడ్డి కోటిరెడ్డి ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన సుమారు 50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పరమేశ్ తెలిపారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నేరేడుచర్ల, జూలై 11 : మండలంలోని పెంచికల్‌దిన్న జడ్పీహెచ్ఎస్‌లో 6వ తరగతి విద్యార్థులకు బెంగుళూరుకు చెందిన న్యూక్లియ ఎడ్యుకేషనల్ అకాడమి డైరెక్టర్, పాఠశాల పూర్వ విద్యార్థి షేక్ భాష బ్యాగులు, వాటర్ బాటిళ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎల్. శ్రీనివాస్‌రావు, గ్రామస్తులు వలంశెట్ల లచ్చయ్య, ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, గోపయ్య, శ్యాంసుందర్‌రావు, యాదయ్య, అనిల్‌కుమార్, సైదులు తదితరులున్నారు.

మైనర్లను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు : ఎస్ఐ నరేశ్

నేరేడుచర్ల, జూలై 11 : మైనర్లను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆపరేషన్ ముస్కాన్ కోదాడ డివిజన్ ఎస్.ఐ సీహెచ్ నరేశ్ హెచ్చరించారు. పట్టణంలోని పలు దుకాణాలు, మెకానిక్ షెడ్లు, ఇటుక బట్టీల్లో గురువారం ఆయన తనిఖీలు చేశారు. ముగ్గురు బాల కార్మికులను గుర్తించి వారికి పని కల్పించిన యజమానులు, తల్లిదండ్రులను జిల్లా కేంద్రంలోని బాలల సంరక్షణ సమితి అధికారి ఎదుట హాజరు పరుచనున్నట్లు పేర్కొన్నారు.

6 గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

సూర్యాపేట అర్బన్, జూలై 11 : 6 గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.

ఎంపీడీఓ కార్యాలయంలో 10:35కు ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

విధులకు సమయానికి రాని ఉద్యోగులు

కోదాడ రూరల్, జూలై 11 : మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు సమయ పాలన పాటించడం లేదు. గురువారం ఉదయం 10:35 అవుతున్నా అధికారులు ఒక్కరు కూడా మాజరు కాకపోవడం గమనార్హం. దీంతో కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. వివిధ పనులపై కార్యాలయానికి వచ్చిన ప్రజలు అధికారులు లేకపోవడంతో ఇంటి ముఖం పట్టాల్సి వస్తుందని వారు ఆరోపిస్తున్నారు.

జేఎల్ ఫలితాల్లో రావిపహాడ్ వాసికి స్టేట్ 4వ ర్యాంకు

సోమాచారి

శ్రావణి

మోతె, జూలై 11 : టీజీపీఎస్‌సీ ఇటీవల విడుదల చేసిన జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో మోతె మండలం రావిపహాడ్ గ్రామానికి చెందిన అక్కెనపల్లి సత్తయ్య చారి, సోమ కనకమ్మ కుమారుడు సోమాచారి జువాలజీ సబ్జెక్టు రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించారు. అదే విధంగా 2024 మార్చిలో విడుదలైన గురుకుల జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 27ర్యాంకు, టీజీటీ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ఐదో ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా సోమాచారిని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు గురువారం అభినందనలు తెలిపారు.

రామన్నగూడెం వాసికి స్టేట్ 13 ర్యాంకు

అర్వపల్లి : జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన పొట్టెపాక శ్రావణి బొటనీ విభాగంలో రాష్ట్ర స్థాయి 13వ ర్యాంకు సాధించింది. గ్రూప్ 4 ఫలితాల్లో జిల్లాలో 19వ ర్యాంకు సాధించింది. శ్రావణి ఎంపిక పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మానవ వనరుల శాఖ స్కాలర్‌షిప్‌నకు మోడల్ స్కూల్ విద్యార్థినుల ఎంపిక

కల్యాణి

మమత

తిరుమలగిరి, జూలై 11 : మండల పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ విద్యార్థినులు చల్లా కల్యాణి, కన్నెబోయిన మమత మానవ వనరుల శాఖ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వేములు బాలరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను దీనికి ఎంపిక అవుతారని పేర్కొన్నారు. డిగ్రీలో ఏడాదికి రూ.10 వేల చొప్పున మూడేండ్లకు రూ.30 వేలు, పీజీలో ఏడాదికి రూ.20వేల చొప్పున రెండేండ్లకు రూ.40 వేలు, మొత్తం రూజ70వేలు స్కాలర్‌షిప్ వస్తుందని ఆయన పేర్కొన్నారు.

కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా

కోదాడటౌన్, జూలై 11 : పట్టణంలోని కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ స్వయం ప్రతిపత్తి హోదా కల్పించినట్లు ప్రిన్సిపాల్ నాగు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యాపకులు, ఇతర సిబ్బంది సమష్టి కృషి వల్లే ఈ హోదా దక్కినట్లు పేర్కొన్నారు.

యువత ఉన్నత శిఖరాలు అధిరోహించాలి: షీటీమ్ ఎస్ఐ

చివ్వెంల, జూలై 11 : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, చదువులో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని షీటీమ్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు షీటీమ్‌పై గురువారం అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలు షీటీమ్ వాట్సాప్ నంబర్ 87126 86056కు నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో చివ్వెంల ఎస్ఐ రత్నం, షీటీమ్ ఏఎస్ఐ సాలయ్య, హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి, మౌనిక, కిరణ్మయి, హెచ్ఎం కళారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

యలమంచమ్మ మృతి సీపీఎంకు తీరని లోటు : కోటేశ్వర్‌రావు

గరిడేపల్లి, జూలై 11 : మండలంలోని వెలిదండ గ్రామానికి చెందిన సీపీఎం నాయకురాలు గడ్డం యలమంచమ్మ మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన యలమంచమ్మ మృతదేహానికి గురువారం ఆయన నివాళులర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్, సోమయ్య, కాశయ్య ఉన్నారు.

జడ్పీహెచ్ఎస్‌కు బీరువా బహూకరణ

గరిడేపల్లి, జూలై 11 : మండలంలోని జడ్పీహెచ్ఎస్‌కు 1983 - 84 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు గురువారం ఇనుప బీరువాను బహూకరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి పి.ఛత్రునాయక్, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, సాయిలు, పూర్వ విద్యార్థులు ఓరుగంటి శ్రీనివాస్, బండా నర్సిరెడ్డి పాల్గొన్నారు.

న్యాయవాది నర్సింహారెడ్డికి నివాళి

హుజూర్‌నగర్, జూలై 11 : సీనియర్ న్యాయవాది గాయం నర్సింహారెడ్డి అనారోగ్యంతో గురువారం మృతి చెందగా హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాస్‌రావు, సత్యనారాయణ, నగేశ్, యాదగిరి, సురేశ్, అంజయ్య, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ

మోతె, జూలై 11 : మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ బిందు, సూపన్ వైజర్ కమలమ్మ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

కోదాడ రూరల్, జూలై 11 : మండల పరిధిలోని గణపవరం గ్రామంలోని పురాతన వర వర రంగనాయకస్వామి ఆలయ నూతన కమిటీ.. ఈఓ చలపతి అధ్వర్యంలో గురువారం ప్రమాణ స్వీకారం చేసింది. అధ్యక్షుడిగా ఈర్ల లక్ష్మారెడ్డి, ధర్మకర్తలుగా కంపసాటి నాగేశ్వర్‌రావు, లింగంపల్లి భిక్షం, బల్గూరి సైదులు, సాయిని సీతయ్య, కుక్కడపు గురవయ్య, ఉల్లి నాగలక్ష్మి ఎన్నికయ్యారు.

భద్రత పథకం పోలీస్ కుటుంబాలకు అండ

- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

ఏఎస్ఐ అంజయ్య కుటుంబానికి భద్రతా స్కీమ్ చెక్కు అందిస్తున్న ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

సూర్యాపేట టౌన్, జూలై 11 : భద్రతా స్కీమ్ పోలీస్ కుటుంబాలకు కొండంత అండ ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల మృతి చెందిన ఏఎస్ఐ అంజయ్యకు స్కీమ్ ద్వారా మంజూరైన రూ.8లక్షల చెక్కును గురువారం ఆయన కుటుంబ సభ్యులకు అందించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఓ మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ వీర రాఘవులు, పోలీస్ సంఘం అధ్యక్షుడు రాంచందర్ గౌడ్, సెక్సన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

పత్తికి తెగులు సోకితే క్లోరో ఫైరిఫాస్ పిచికారీ చేయాలి

- కేవీకే శాస్త్రవేత్త నరేశ్

తిరుమలగిరి : మాలిపురంలో పత్తి పంటను పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్త నరేశ్

తిరుమలగిరి, జూలై 11 : పత్తి పంటకు తెగులు సోకితే క్లోరో ఫైరిఫాస్ మందును మొక్కల అడుగు భాగాన వేర్లు తడిచే విధంగా పిచికారి చేయాలని గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త నరేశ్ అన్నారు. మండల పరిధిలోని మాలిపురంలో పత్తి పంటను గురువారం మండల వ్యవసాయాధికారి డి.వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన పరిశీలించారు. రైతులు నాగయ్య, కొండయ్య పాల్గొన్నారు.

ఆరుతడి పంటల పరిశీలన

సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని ఎండ్లపల్లి గ్రామంలో ఆరుతడి పంటలను మండల వ్యవసాయాధికారి దినకర్ గురువారం పరిశీలించి రై